రేపటి నుంచి శ్రీ లక్ష్మీ గణపతి స్వామి నవరాత్రులు

చిక్కడపల్లి,సెప్టెంబర్ 5: నగరంలో ప్రసిద్ధి గాంచిన ఆర్టీసీ క్రాస్ రోడ్స్ లోని శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో స్వామి వారి నవరాత్రి మహోత్సవాలు శనివారం నుంచి నిర్వహించనున్నట్లు కార్యనిర్వాహణాధికారి పాశం లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం దేవాలయంలో ఆయన మాట్లాడుతూ 7 నుంచి 19 వరకు జరిగే స్వామి వారి నవరాత్రులకు అన్ని ఏరాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో స్వామి వారికి ప్రతి రోజూ ప్రత్యేక అలంకరణ, ప్రత్యేక పూజా, అభిషేకాలు, హోమాలు, అర్చనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

చెట్ల కొమ్మల తొలగింపు

చెట్ల కొమ్మలను తొలగిస్తున్న ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, నారాయణరెడ్డి,సిబ్బంది

కాచిగూడ,సెప్టెంబర్ 5: వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కాచిగూడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. నిమజ్జనానికి తరలివెళ్లే వినాయక విగ్రహాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గురువారం డివిజన్ లోని నింబోలిఅడ్డా, లింగంపల్లి, టూరిస్ట్ హోటల్, బర్కత్‌పుర, మోతీమార్కెట్ తదితర ప్రాంతాల్లో రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ట్రాఫిక్ హోంగార్డు ఎస్.నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతులనే పూజించాలి

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించాలని జీహెచ్ ఎంసీ మాజీ ఫ్లోర్‌లీడర్, పార్క్ వాకర్ అసోసియేషన్ చైర్మన్ దిడ్డి రాంబాబు అన్నారు. గురువారం బర్కత్‌పుర హౌసింగ్‌బోర్డు పార్కులో మట్టి వినాయకులను పంపిణీ చేశారు.– కాచిగూడ,సెప్టెంబర్ 5

అందరూ పరిశుభ్రత పాటించాలి

చెత్త రిక్షా పంపిణీలో ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, సెప్టెంబర్ 5 : చెత్తను స్వచ్ఛ ఆటోల్లోనే వేసి పరిశుభ్రతను పాటించాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ పిలుపునిచ్చారు. జవహర్‌నగర్ కమ్యూనిటీ హాల్లో గురువారం పారిశుద్ధ్య కార్మికులకు స్వచ్ఛ రిక్షా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్, గాంధీనగర్, కవాడిగూడ కార్పొరేటర్లు పావని , రచనశ్రీ, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, జీహెచ్ఎంసీ డీఎంసీ ఖాదర్ మోహియుద్దీన్ తదితరులతో కలిసి చెత్త రిక్షాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రోగాల సీజన్ కావడంతో ప్రతి ఒక్కరూ తమ పరిసరాల పరిశుభ్రతను పాటించాలన్నారు. ప్రజలందరూ స్వచ్ఛ ఆటో,రిక్షాల్లోనే చెత్త వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓహెచ్ ప్రవీణ, బీజేపీ నాయకుడు వినయ్‌కుమార్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ఎం.రాకేశ్‌కుమార్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు శ్యామ్ యాదవ్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు చెత్త రిక్షాను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ముఠాగోపాల్

ఓటరు సర్వేకు సహకరించాలి

ఓటరు నమోదుపై రాజకీయ పార్టీల నాయకులతో చర్చిస్తున్న జీహెచ్ఎంసీ సర్కిల్ –13 డిప్యూటీ కమిషనర్ శశిరేఖ

మెహిదీపట్నం సెప్టెంబర్ 5: ఓటర్ల నమోదులో భాగంగా నిర్వహించనున్న ఇంటింటి సర్వేకు అందరూ సహకరించాలని జీహెచ్ ఎంసీ సర్కిల్ –13 డిప్యూటీ కమిషనర్,ఓటరు నమోదు అధికారి(ఎలక్టోరల్ ఆఫీసర్) శశిరేఖ అన్నారు. గురువారం జీహెచ్ఎంసీ సర్కిల్ – 13 కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులు ,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కలిసి ఓటర్ల నమోదు ప్రక్రియపై సమావేశం నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఓటర్ల నమోదు ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

అభివృద్ధి పనులు వెంటనే ప్రారంభించాలి

జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలికి వినతి పత్రం అందజేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్.జయసింహ

చిక్కడపల్లి,సెప్టెంబర్ 5 : గతంలో మంజూరైన పనులను ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కోరారు. మంజూరైన పనులు వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని గురువారం ఎమ్మెల్యే ముఠాగోపాల్ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎస్ఐజీ (స్పెషల్ ఇన్ఫ్రా గ్రాంట్)మంజూరు చేసిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. నియోజకవర్గంలో అన్ని డివిజన్లల్లో రోడ్డు, కచ్చామోరీ పనులు, తదితర అభివృద్ధి కోసం కోట్ల నిధులు మంజూరయ్యాయని పేర్కొన్నారు. ఇందిరా పార్క్ స్విమ్మింగ్ పూల్ , టెన్నీస్ కోర్టు పనులు కూడా వెంటనే ప్రారంభించాలన్నారు. ఎమ్మెల్యే వెంట పార్టీ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ, ముచ్చకుర్తి ప్రభాకర్ ఉన్నారు.

ఉప వాణిజ్య పన్నుల శాఖ అధికారిగా ఆర్ ప్రదీప్‌కుమార్

టీసీటీఎన్‌జీఓసీఏ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ఆర్ ప్రదీప్‌కుమార్ ఉప వాణిజ్య పన్నుల శాఖ అధికారిగా పదోన్నతి పొంది పంజాగుట్ట డివిజన్ ఏడీసీ కార్యాలయంలో గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా శాఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రహ్మత్ అలీ, అసోసియేట్ అధ్యక్షుడు హరి ప్రసాద్, కోశాధికారి దేవులపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు మధు ఆయనను కార్యాలయంలో కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.
–అబిడ్స్, సెప్టెంబర్ 5

గణేశ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

–కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్

కాచిగూడ,సెప్టెంబర్ 5: వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను ప్రజలు, మండపాల నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం పీఎస్‌లో కాచిగూడ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో డీజేలకు పరిమిషన్లు లేదని, మండప నిర్వాహకులు, వాహనదారులు, పాదచారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గణేశ్ మండపాలను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కాచిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆన్‌లైన్‌లో 203 గణేశ్ విగ్రహాలకు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.వినాయక ఉత్సవాల్లో సమస్యలు తలెత్తితే 8712660540 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విద్యార్థులకు స్కాలర్‌షిప్స్,టెక్స్‌బుక్‌లను అందజేస్తున్న ఎమ్మెల్సీ దయానంద్‌గుప్త, కసిరెడ్డి వెంకటరెడ్డి, ట్రస్ట్‌బోర్డు ప్రతినిధులు

కాచిగూడ,సెప్టెంబర్ 5: విద్యార్థులు చదువుతో పాటు సంపూర్ణ విజ్ఞానం సాధించి, తిరిగి సమాజం కోసం ఉపయోగించేదే నిజమైన విద్య అని ఎమ్మెల్సీ బి.దయానంద్ గుప్త అన్నారు. వైశ్యహాస్టల్ ట్రస్ట్ బోర్డు ఆధ్వర్యంలో కాచిగూడ వైశ్యహాస్టల్‌లో 100వ వేలూరు లింగయ్యగుప్త జయంతి వేడుకలను వైశ్యహాస్టల్ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ జి.ధనుంజయ అధ్యక్షతన గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, టెక్స్‌బుక్స్, నోట్‌బుక్‌లను ఉస్మానియా యునివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్(హెచ్ఓడీ తెలుగు)కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎమ్మెల్సీ దయానంద్‌గుప్త, ట్రస్ట్‌బోర్డు ప్రతినిధులు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ లింగయ్యగుప్త సమాజ అభివృద్ధికి చేసిన పలు సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో వి.నగేశ్, రఘువీర్,ఉప్పల రాజేశ్వర్,రవిప్రసన్నకుమార్, రాజేశ్వర్‌రావు, కె.జయప్రకాశ్‌రామ్,జయరాములు, దయాకర్‌గుప్త, మేనేజర్ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

కమలా నెహ్రూ పాలిటెక్నిక్ మహిళా కళాశాల కేర్ టేకర్ సయ్యద్ వజాహుద్దీన్‌ను ఫ్యాకల్టీ, కళాశాల పూర్వ విద్యార్థులు సత్కరించారు. కళాశాల సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ అలుమ్ని మీట్–2024 చైర్మన్ సీహెచ్ నర్మద, కోశాధికారి డి విజయశ్రీలు కళాశాలలో ఆయనను సన్మానించారు.
– అబిడ్స్, సెప్టెంబర్ 5

COLLEGE OF LAW FOR WOMEN
AMS, F2, 2-2-18/50, D.D. Colony, Hyd-13.
ADMISSION TO CATEGORY "B" SEATS (2024-2025)

COURSE	SANCTIONED INTAKE	CATEGORY 'B' SEATS
B.A. LL.B (5YDC)	60	12
LL.B (3YDC)	60	12
LL.M (Labour and Employment Laws)	20	4
LL.M (Constitutional Law)	20	4

Qualified candidates may appear with original documents on or before 10th September, 2024
Contact Secretary: 040-27424958, Email ID: collegeoflaw.ams@gmail.com

ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలి

పలు డివిజన్‌లలో సమస్యలు తెలుసుకుంటున్న కార్వాన్ ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

మెహిదీపట్నం సెప్టెంబర్ 5: ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడానికి నాయకులు,కార్యకర్తలు కృషి చేయాలని కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్ మొహినుద్దీన్ అన్నారు. గురువారం టోలిచౌకి ,నానల్‌నగర్ డివిజన్ లలో ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వర్షాల వల్ల ఇబ్బందులు కలుగకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు.

సీతాన్వేషణము పుస్తకావిష్కరణ

సీతాన్వేషణము పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి: తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ పాల్కూరి పీఠ ఆధ్వర్యంలో ఆచార్య అనుమాండ్ల భూమయ్య అమృతోత్సవం సందర్భంగా అనుమాండ్ల భూమ య్య రచించిన సీతాన్వేషణము ఆవిష్కరణ–అంకితం, సాహిత్య పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం గురువారం రవీంద్రభారతిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగు యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్‌రావులు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి సీతాన్వేషణము పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డా. వేముల శ్రీనివాస్‌కు పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కిన్నెర ఆర్ట్స్ కార్యదర్శి ముద్దాళి రఘురామ్, విహరి, మొవ్వ వృషాద్రిపతి , డా.ఎల్పూరి మురళీధర్‌రావు, ఆచార్య వెల్దండ నత్యానందరావు పాల్గొన్నారు.



మాజీ ఎమ్మెల్యే శివలాల్ విగ్రహానికి నివాళి

గురువారం మాజీ ఎమ్మెల్యే శివలాల్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ధూల్‌పేట్‌లోని ఆయన విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పి విష్ణువర్ధన్‌రెడ్డి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గోషామహల్ కార్పొరేటర్ లాలూసింగ్, లోధ్ క్షత్రియ సదర్ పంచాయితీ కమిటీ అధ్యక్షుడు మహేష్ సింగ్, మాజీ కార్పొరేటర్లు పరమేశ్వరిసింగ్, డి అనిల్ సింగ్, నాయకులు నరేష్‌సింగ్, గౌకరణ్‌సింగ్, ఎ చంద్రశేఖర్, దశరథ్ సింగ్, రణవీర్ సింగ్, చందర్‌సింగ్, యోగేష్ సింగ్, రాజేష్‌సింగ్, డి శైలేందర్ సింగ్, బల్‌దేవ్‌సింగ్, కేవల్ సింగ్, రమేష్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. – అబిడ్స్

అంబర్ పేట పటేల్‌నగర్ లో గురువారం కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ కు మట్టి వినాయక విగ్రహాన్ని ఏఎంహెచ్‌వో హేమలత అందజేశారు. – గోల్నాక

షాపుల టెండర్లను రద్దు చేయాలి

జీహెచ్ఎంసీ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విద్యాధర్‌కు వినతిపత్రం ఇస్తున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు

అబిడ్స్, సెప్టెంబర్ 5: గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న జీహెచ్ఎంసీ షాపులను నిబంధనలను విరుద్ధంగా అక్రమంగా టెండర్‌లను నిర్వహించారని, వాటిని రద్దు చేసి తిరిగి టెండర్‌లను నిర్వహించాలని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎం ఆనంద్‌కుమార్ గౌడ్ అధికారులను కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ 14వ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ విద్యాధర్‌ను కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ షాపుల టెండర్ విషయమై ఉన్నతాధికారులకు ,ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు వివరించారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అహ్మద్ పాల్గొన్నారు.

మానసిక ఒత్తిడి లేకుండా చదువుల్లో రాణించాలి

సమావేశంలో ప్రసంగిస్తున్న ఇంపాక్ట్ ట్రైనర్ నాలం గాయత్రి

అబిడ్స్, సెప్టెంబర్ 5: ఇంపాక్ట్ క్లబ్స్ ఇంటర్నేషనల్ స్థాపకుడు గంపా నాగేశ్వర్‌రావు పర్యవేక్షణలోజాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ ఆది నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ట్రైనర్ ది ట్రైనర్ వర్క్ షాపు 165 బ్యాచ్ ముగింపు వేడుకలను నిర్వహించారు. అటెండెన్స్, అసైన్మెంట్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రొఫెసర్ విశ్వనాథం చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకలలో ఇంపాక్ట్ ట్రైనర్ నాలం గాయత్రి మాట్లాడుతూ ఈ శిక్షణ ద్వారా తాను నేర్చుకున్న విషయాలను ప్రభుత్వ, పాఠశాలలు, కళాశాలలో చదివే విద్యార్థులకు చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రయత్నిస్తానని తెలిపారు. వారు మానసిక ఒత్తిడికి లోను కాకుండా చదువులో అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తానన్నారు. ప్రతి విద్యార్థి మానసిక ఒత్తిడి లేకుండా చదవాలన్నారు.

విగ్రహాలు మనకు స్ఫూర్తి

మంత్రి పొన్నం ప్రభాకర్



బాగ్‌అంబర్‌పేటలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తదితరులు

అంబర్‌పేట, సెప్టెంబర్ 5: విగ్రహాలు మనకు స్ఫూర్తి నిస్తాయని, ఆనాడు బలహీన వర్గాలను కలుపుకొని రాజ్యాధికారం సాధించారని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. అంబర్‌పేట గౌడ సంఘం భవనం వద్ద ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, మాజీ శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్ తదితరులతో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ సంఘాల అభివృద్ధి కోసం అందరూ ఐక్యంగా కలిసి ముందుకు సాగాలన్నారు. అంబర్‌పేట గౌడ సంఘాన్ని ఏసీ చేసుకోవడానికి రోహిన్‌రెడ్డి రూ.10 లక్షలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బి.పద్మావెంకట రెడ్డి, దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, టీపీసీసీ కార్యదర్శి శంభుల శ్రీకాంత్‌గౌడ్, ఖైరతాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్‌గౌడ్, అంబర్‌పేట గౌడ సంఘం మాజీ చైర్మన్ పి.జ్ఞానేశ్వర్‌గౌడ్, అధ్యక్షుడు బింది రాజుగౌడ్, ఉపాధ్యక్షులు ఎన్.రమేష్‌గౌడ్, రంగ జగన్నాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి

అంబర్‌పేట, సెప్టెంబర్ 5: బాగ్‌అంబర్‌పేట డివిజన్ సెంట్రల్ ఎక్సైజ్ కాలనీలో రూ.6 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేయనున్న డ్రైనేజీ పైప్ లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ గురువారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాలనీ సెక్రటరీ పడాల వెంకట్రావు, ఉషా, సిలివేరు యాదగిరి, ఏఈ మాజిద్, సౌమ్య, పార్టీ డివిజన్ అధ్యక్షుడు సీహెచ్ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

మధురోహలు కవితా సంపుటి ఆవిష్కరణ

నాంపల్లిలో గల పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో గురువారం రసమయి సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ కవి డాక్టర్ ఎం.కె రాము రచించిన మధురోహలు కవితా సంపుటిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరక్టర్ జనరల్ డాక్టర్ ఎన్.రమేష్‌కుమార్, విశ్రాంత ఇన్‌కంటాక్స్ చీఫ్ కమిషనర్ ఎం.నరసింహ, విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. చంద్రకుమార్, దర్శకులు నాగబాల డి.సురేష్‌కుమార్, సాహితీవేత్తలు సాయిబాబా, కె.రామాచారి పాల్గొన్నారు.
– తెలుగు యూనివర్సిటీ

మహిళలు ధైర్యంగా ఉండాలి

ఆర్ఎస్‌టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న కార్పొరేటర్ వై.అమృత

అంబర్‌పేట, సెప్టెంబర్ 5 : బాలికలు ఎక్కడా ధైర్యాన్ని వీడకుండా ముందుకు సాగాలని నల్లకుంట కార్పొరేటర్ వై.అమృత అన్నారు. రంజిత్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో గురువారం నల్లకుంటలో వుమెన్ సెక్యూరిటీ పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. బయటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి వచ్చే పరిస్థితులు లేవన్నారు. ఇలాంటి సమయంలోనే ప్రతి మహిళ ధైర్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సీఈఓ రంజిత్‌కౌర్, ఎంఐఎం సీనియర్ నాయకుడు అనీకుద్దీన్ ఫారుఖీ, కరాటే మాస్టర్ ఎండీ అజీం ఖాజీ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలి

తెలుగు యూనివర్శిటీ, సెప్టెంబర్ 5: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేసి భావి తరాలు, ఆరోగ్యవంతమైన వాతావరణంలో జీవించేలా తోడ్పాటునందించాలని సింగరేణి సీఎండీ ఎన్ బలరాం పిలుపునిచ్చారు. గురువారం సింగరేణి భవన్‌లో ఉద్యోగులకు మట్టి గణపతి ప్రతిమలను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ కో ఆర్డినేషన్ ఎస్‌డీ ఎం సుభాని, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథ రాజు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ లోకానికి సర్వేపల్లి స్ఫూర్తిదాయకం

కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్,టీచర్‌లను సన్మానిస్తున్న వర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఎం విజ్జులత,ఓఎస్‌డీ ప్రొఫెసర్ సరస్వతమ్మ

సుల్తాన్‌బజార్,సెప్టెంబర్ 5: బోధన అంటే కేవలం జ్ఞానాన్ని అందించడం కాదని,ఉత్సుకతను ప్రేరేపించడం,విమర్శనాత్మకంగా ఆలోచించడం అని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎం విజ్జులత అన్నారు. గురువారం కోఠిలోని తెలంగాణ మహిళా విశ్వ విద్యాలయం ఇజ్రా హాల్‌లో వర్సిటీ ఆధ్వర్యంలో సర్వేపల్లి రాధాక్రిష్ణ జయంతిని పురస్కరించుకొని టీచర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ లోక పావని,అధ్యాపకులు డాక్టర్ కేఎస్ఎన్ జ్యోతి,డాక్టర్ ప్రియాంక,డాక్టర్ కృష్ణ,డాక్టర్ సునీత,డాక్టర్ నాజియా, రిటైర్డ్ అధ్యాపకులు పాల్గొన్నారు.

తగ్గిపోతున్న గురువు శిష్యుల అనుబంధం

చిక్కడపల్లి: గురుశిష్యుల అనుబంధం అనే భావన తగ్గిపోతుందని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్స్ సెల్ కన్వీనర్ ఆచార్య శివ రామకృష్ణ ఆధ్వర్యంలో ట్యాంక్‌బండ్ పై ఉన్న సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి డాక్టర్ కె.లక్ష్మణ్, మాజీ కేంద్ర మంత్రి వశిధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావులు పూలమాల వేసి నివాళులర్పించారు.

నివాళులర్పిస్తున్న రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే.లక్ష్మణ్

ముషీరాబాద్ ఎమ్మెల్యే నివాళి

అధ్యాపకుడి నుండి భారత ఉప రాష్ట్రపతిగా ఉన్నత శిఖరాలు అధిరోహించిన సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయ లోకానికి స్ఫూర్తిదాయకమని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

అశోక్‌నగర్‌లో నగర కేంద్ర గ్రంథాలయంలో ..

పర్యావరణం కోసం..

గోల్నాక క్యాంపు కార్యాలయంలో గురువారం కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్‌కు జీహెచ్ఎంసీ రూపొందించిన మట్టి వినాయక విగ్రహాన్ని అందజేస్తున్న ఏఎంహెచ్‌వో హేమలత అందజేశారు. – గోల్నాక